విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
మంగళవారం 09 ఏప్రిల్ 2024 8 పేజీలు

చంద్రబాబుకు ఓటేస్తే పులినోట్లో తలపెట్టినట్లే..

- మరలా బాబు వస్తే అవ్వ, తాతలకు ఇక్కట్లే
- పెన్షన్ దారులతో ప్రత్యేక భేటీలో సీఎం జగన్
- నాలుగు నియోజకవర్గాలను కలుపుకుంటూ జగన్ బస్సు యాత్ర
- అడుగడుగునా ప్రజలు నీరాజనం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకు ఓటేస్తే పులినోట్లో తలపెట్టినట్లే అని వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెంకటాచలంలో వృద్ధులతో జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక భేటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ గురించి వారి మాటల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ రాష్ట్రంలో 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని, నెలకు రూ. 2వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో తమవద్ద అధికారం లేదని చంద్రబాబునాయుడు నిమ్మగడ్డ ప్రసాద్‌ను అడ్డం పెట్టుకొని వృద్ధులకు పెన్షన్ ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ కోసం క్యూ లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటేస్తే పులినోట్లో తలపెట్టినట్లేనని మరోసారి మీ బిడ్డను ఆదరించాలని కోరారు. 2014లో దగ్గర నుంచి 2019లో ఏ ఒక్క ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మ్యానిఫెస్టోను అమలు పరచలేదని తెలిపారు. మరోసారి తోడేళ్లతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాడని, జాగ్రత్తగా ఉండి ఆలోచించి ఓట్లు వేయాలని సూచించారు. ఏరోజు పేదల గురించి మహిళల గురించి ఆలోచించని బాబు లేనిపోని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 2014లో చంద్రబాబు హామీలు ఇచ్చి మోసం చేశాడని అందుకే 2019లో చంద్రబాబుకు జనం బుద్ధిచెప్పారని అన్నారు. 2019 ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి ఓడిపోతుందని గ్రహించి కాంగ్రెస్‌లో చేతులు కలిపాడని మరోసారి ఎన్డీఓ గూటికి వెళ్లి నక్కజిత్తుల రాజకీయం ఆడుతున్నాడని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రస్తుతం ఇస్తున్న ఎన్నికల హామీల ఖర్చు ఏడాదికి లక్షా 40వేల కోట్లు దాటిపోయిందని, అందరినీ మోసం చేసేందుకు ఎలాంటి హామీలైనా ఇస్తారని తెలిపారు. రాజకీయ మిగతా 2 లో ...

ఈవీఎంల అనుసంధానంపై అవగాహన ఉండాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈవీఎంల అనుసంధానం, అవసరమైనచోట సీల్ వేసే ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించడంపై సమగ్ర అవగాహన అవసరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. ఈ దిశగా ఆర్.ఓ.లకు, ఏ.ఆర్.ఓలకు, ఈ.వి.ఎం. నోడల్ ఆఫీసర్లకు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన వర్క్ షాపులో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్లను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన వీడియో ప్రదర్శన ద్వారా డెమో నిర్వహించారు. ఈ అనుసంధానంలో పాటించాల్సిన నిబంధనలను ఆయన వివరించారు. ఆర్.ఓ.బుక్లో పొందుపరచిన నిబంధనలపై అందరూ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ వర్క్షాప్లో పాల్గొన్నవారు తమ నియోజక వర్గాలలోని సెక్టార్ ఆఫీసర్లకు, బెల్ సంస్థ సిబ్బందికి సహకరించే టెక్నీషియన్లకు కూడా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో అధికారులకు, రాజకీయ పార్టీల ఏజెంట్లకు పీటింగ్ ఏవిధంగా ఏర్పాటు చేయాలో మిగతా 2 లో ...

అందరికి సంక్షేమమే టీడీపీ లక్ష్యం

టీడీపీ ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - చీరాల : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చీరాల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళటంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా ఐటి హబ్, ఫిషరింగ్ హార్బర్ వంటి పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుదారులు వస్తారని అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేస్తామని బాపట్ల ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక సప్తగిరి లాడ్జిలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో కృష్ణ ప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో అత్యధికంగా ఉన్న చేనేత వర్గాల అభివృద్ధికి చేనేత టెక్స్టైల్స్ పార్క్ ను నిర్మించి ఎక్స్‌పోర్ట్స్ రీసెర్చ్, ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తా మన్నారు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఐటీ రంగాన్ని ఏర్పాటు చేసి ఐదు లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగం అవకాశాలను కల్పించగా, పరోక్షంగా మరో 25 లక్షల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. బాపట్ల పార్లమెంటరీ కేంద్రంగా చీరాల నియోజకవర్గంలో ఐటీ హబ్, ఫిషరింగ్ హార్బర్, పలు పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుదారులను తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మిగతా 2 లో ...

నీ అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా..

ఎమ్మెల్యే 'కోన'కు వేగేశన సవాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఐదేళ్ల పాలనలో బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల ఎమ్మెల్యే కోన చేసిన అవినీతిని బయట పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని కోనా రఘుపతి బహిరంగ చర్చకు రాగలరా అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సవాల్ విసిరారు. పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. వేగేశన మాట్లాడుతూ నీ అవినీతిని ప్రశ్నిస్తే నన్ను నీ కలెక్షన్ ఏజెంట్ అంటావా కలెక్షన్ కింగ్‌గా పేరు తెచ్చుకున్న నీకు పారిశ్రామిక వేత్తగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న నాకు పోలికనా అంటూ విరుచుకుపడ్డారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా 10ఏళ్ళుగా ప్రజలకు సేవ చేస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పించానన్నారు. కానీ నీవు ఐదేళ్లలో చేసిన అవినీతి చిట్టా మొత్తం నా దగ్గర ఉంది ఆధారాలతో బాపట్ల గడియార స్థంభం వద్దకు వస్తా మీరు నిరూపించుకోవడానికి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ప్రజలకు మేలు జరిగే ప్రతి పథకాన్ని కొనసాగిస్తామని రాబోయేది టీడీపీ ప్రభుత్వమని పేదల, బడుగు బలహీన వర్గాల ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. తండ్రి రాజశేఖర్ రెడ్డి మరణంతో సింపతీతో ఒకసారి ఎన్నికల్లోకెళ్లిన జగన్ మోహన్‌రెడ్డి, మరోసారి పినతండ్రి వివేకానంద రెడ్డి మరణాన్ని కూడా రాజకీయం చేసి తెలుగుదేశంపై బురదజల్లి ప్రజల్లో సింపతీ పొందారన్నారు. ఇప్పుడు పేదలు, వృద్ధులు, వికలాంగుల ఫెన్షన్లు అడ్డు పెట్టుకుని, వాలంటీర్ వ్యవస్థకు టీడీపి కూటమి వ్యతిరేకమని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేసుకుంటూ ప్రజల్లో సింపతీ పొందే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పేదల పింఛన్ వ్యవస్థకు మొట్టమొదట శ్రీకారం చుట్టేందే ఎన్.టి రామారావు అన్నారు. దఫదఫాలుగా పింఛన్ పెంచిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఈ ఎండల్లో సచివాలయాల వరకూ వెళ్లి క్యూలైన్లలో నిలబడి ఫించన్ తెచ్చుకోవడం కష్టం కాబట్టి సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి ఫెంక్షన్ పంపిణీ చేయాల్సిందిగా చంద్రబాబు నాయుడు సీఎస్‌తో ఎన్నికల కమిషన్‌తో మాట్లాడారని తెలిపారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ మాట్లాడుతూ కోన రఘుపతి ఎన్నికల హామీల్లో భాగంగా బాపట్ల అగ్రికల్చర్ కాలేజీని యూనివర్సిటీ చేయడానికి కృషి చేస్తామని అధికారంలోకి వచ్చాక ఆమాటను తుంగలో తొక్కారని విమర్శించారు. ఉన్నత విద్యామండలి డిగ్రీకాలేజీ కోసం రెండున్నర ఎకరాల స్థలం అడిగితే మిగతా 2 లో ...

అందరికి సంక్షేమమే టీడీపీ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కృషి చేస్తాన్నారు. నియోజకవర్గంలో దళితులు, ముస్లిం మైనారిటీ, వెనకబడిన వర్గాల వారందరికీ స్కిల్ డెవలప్మెంట్ స్కీం ద్వారా, బ్యాంకు రుణాలను సబ్సిడీతో అందించి వారిని అభివృద్ధి చేస్తామన్నారు. ఈపూరుపాలెంలో ఆటోనగరను అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా కృష్ణ కెనాల్, ఇరిగేషన్ వాటర్ ను రైతుల పొలాలకు చివరి ఎకరా వరకు నీరు అందిస్తామన్నారు. డ్రైనేజీ పారుదలను మెరుగుపరిచి తోటవారిపాలెం స్కీంను అభివృద్ధి చేస్తామన్నారు. దళితులకు సంబంధించిన 27 స్కీములను వైసిపి ప్రభుత్వం తొలగించిందని టిడిపి అధికారంలోకి రాగానే వాటితో పాటు మరికొన్ని స్కీములను ఏర్పాటు చేస్తామన్నారు. కుందేరులో కాలువను అక్రమంగా పూర్తి చేసి అక్రమ నిర్మాణాలను వైసిపి చేపట్టిందని టిడిపి ప్రభుత్వం రాగానే దానిని కూల్చివేసి ప్రజా ఆస్తులను కాపాడి కుందేరును అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ నేపథ్యంలో చీరాల నుండి వాడరేవుకు నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది అని అన్నారు.వేటపాలెం రైల్వే స్టేషన్ లో ప్లాట్ ఫారం చివర ఉన్న ఫ్లై ఓవర్ ను ప్రయాణికుల అవసరాల కోసం స్టేషన్ మధ్యలో ఏర్పాటు చేస్తాం అన్నారు. బాపట్ల,చీరాల, కారంచేడుకు ప్రధాన జంక్షన్ గా ఉన్న కారంచేడు గేటు వద్ద నూతనంగా ఆర్ఓబి నిర్మాణంకు, చీరాల ఫైర్ స్టేషన్ వద్ద ఆర్ఓబి కు ఏర్పాట్లు చేస్తాం అన్నారు. నియోజకవర్గంలో ప్రతి సమస్య తమ దృష్టిలో ఉందని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎం.కొండయ్యకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించినట్లయితే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నాతాని ఉమామహేశ్వరరావు,పాలేటి రామారావు, ఆల అనిల్, మొవ్వల వెంకటరమణ,టిడిపి యువ నాయకుడు గౌరీ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనుసంధానంపై అవగాహన ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

మోడల్ పోలింగ్ కేంద్రాన్ని, ఈ.వి.ఎం.లను పోలింగ్ కేంద్రాలకు తరలించే డెమోను కూడా ఈ సందర్భంగా ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. దివ్యాంగులకు, 85 సంవత్సరములు పైబడిన వృద్ధులకు ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగ్ పైన ఇప్పటికే ట్రైల్స్ నిర్వహించినందున ఈ ప్రక్రియలో ఎదురైన సమస్యలను కలెక్టర్ తెలుసుకొని, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. శ్రీమతి, ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్- కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ.లు. పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా..

(మొదటిపేజీ తరువాయి)

ఆ విషయాన్ని పక్కన పెట్టి బాపట్లలో జనరల్ డిగ్రీకాలేజీనే లేకుండా చేసిన ఘనత కోన రఘుపతికే దక్కుతుందన్నారు. బాపట్లలో ఉన్న రైతు శిక్షణా కేంద్రాన్ని గుంటూరుకి తరలించడం లోనూ రఘుపతి ముఖ్య భూమిక పోషించారని మండిపడ్డారు. ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న బాపట్లను గంజాయి హబ్‌గా మార్చడంలో నూటికి నూరుశాతం విజయవంతమైన ఏకైక వ్యక్తి కోన రఘుపతేనని ఘాటుగా విమర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్క వర్గాన్ని న్యాయం చేయక పోగా తీవ్రమైన మనో వేదనకు గురిచేసిన కోనరఘుపతికి ఈ ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గ ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతారన్నారు. జాబ్ క్యాలెండర్ లేదు, మద్యం షాపుల్లో పని చేసే పనోళ్లుగానే చూస్తున్నారు తప్ప, యువకుల కోసం ఈ ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులకోసం కేంద్రం ఇచ్చే క్రాఫ్ ఇన్సూరెన్స్ లేదు, తుఫాను కారణంగా పంటల్ని నష్టపోయిన రైతులకు ఇంతవరకూ నష్టపరిహారం రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె మణి యాదవ్,కె శ్రీనివాస్ రాజు, జనసేన నాయకులు జి తులసి కుమారి,తెలుగుదేశం పార్టీ నాయకులు సలగల రాజశేఖర్ బాబు, గొలపల శ్రీనివాసరావు, మానం విజేత తదితరులు పాల్గొన్నారు.

బాపట్లను అభివృద్ధి చేయటమే నా కర్తవ్యం

ఎన్నికల ప్రచారంలో కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న కాలంలో బాపట్లను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. తాను తిరిగి మూడవసారి ఎలాగైనా గెలిచి విజయం సాధించి బాపట్లను మరింత అభివృద్ధి చేయాలని సంకల్పంతో రఘుపతి తన కుటుంబ సభ్యులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయన సతీమణి కోన రమాదేవి కోడలు అపురూప పాండురంగా పురంలో రామచంద్రపురం, చిన ఓడరేవు, గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించగా తనయుడు కోన నిఖిల్ తండ్రికి మద్దతుగా పిట్టలవానిపాలెంలో పిట్టల వానిపాలెం , గణేష్ నగర్, గౌడ్ పాలెం గ్రామాలలో ఎంతో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. కోనా రఘుపతి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధికి ముగ్ధులైన నియోజకవర్గ ప్రజలు వీరిపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఆప్యాయత అనురాగాలు చూస్తే హ్యాట్రిక్ విజయం కోన సొంతమంటూ రాజకీయ విశ్లేషకులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. కోన రఘుపతి కర్లపాలెం మండలంలోని పలు గ్రామాల్లో తన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ గ్రామాల్లో కోన రఘుపతి కి పూల వర్షంతో బ్రహ్మరథం పడుతున్నారు. తప్పెట్లతో మేళ తాళాల తప్పెట్లు కార్యకర్తల కోలాహలం నడుమ ఆయన ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం మండలంలోని మురుగు కాలవలు ఏర్పాటు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తానని ఆయన తెలియజేశారు. ఈసారి మొదట ప్రాధాన్యత తాగునీటి సమస్యను పూర్తి చేసి ప్రతి ఇంటింటికి తాగునీరు వచ్చే విధంగా చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా జాతీయ రహదారికి ధీటుగా గ్రామాలలో ఉన్నా కాలిబాటలను పూర్తిస్థాయిలో కాకపోయినా సిసి రోడ్లతో నిర్మిస్తానని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి తన ధ్యేయంగా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో పనిచేస్తానని ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో తాగునీరు, సాగునీరు, రోడ్లు కు మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఆయన బహిరంగంగా తెలియజేశారు. ఈనెల 19వ తారీఖున బాపట్ల శాసనసభ్యునిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని ఈ కార్యక్రమానికి అందరిని ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సీతారామిరెడ్డి, ఎల్లావుల ఏడుకొండలు, బాపట్ల మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, బాపట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ వడ్డి ముక్కల డేవిడ్, బాపట్ల మండల అధ్యక్షులు చిన్న పోతుల హరిబాబు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొగులూరు గ్రామంలో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రాధాన్యత ఉంటుందని అదేవిధంగా 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని తెలుగుదేశం అంటేనే బీసీలకు అభివృద్ధి చేసిన పార్టీ అని బీసీలు రాజకీయ ఓనమాలు నేర్పించింది టిడిపి అని అన్నారు. పేరుకి వైసిపి బీసీ మంత్రం చెబుతూ వారికి అధికారాన్ని ఇవ్వడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేవలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, కొండు విజయభాస్కర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పినికా బాలకోటయ్య, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, వెన్న రమణారెడ్డి, బొబ్బ భూపాల్, చందా బాలకాశిరెడ్డి తదితరు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేంజ్ ఐజీని కలిసిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల గుంటూరు రేంజ్ ఐజీగా బాధ్యతలు స్వీకరించిన సర్వశ్రేష్ఠ త్రిపాఠిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐజీకి పుష్పగుచ్ఛం అందజేసి ప్రస్తుత బాపట్ల జిల్లా పరిస్థితులు రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలపై చర్చించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న రజ్జబ్‌బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా పాల్గొన్నారు. సోమవారం కనిగిరిలోని కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి ఉగ్ర నరసింహారెడ్డి అమరావతి గ్రౌండ్‌లో ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో రజ్జబ్‌బాషా మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జాని, నుసుం మున్న, షేక్ ఖలీల్, షేక్ బుజ్జి, షేక్ ఖాదర్‌బాషా, షేక్ జిలాని, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పులినోట్లో తలపెట్టినట్లే..

(మొదటిపేజీ తరువాయి)

విలువలు విశ్వసనీయత లేని రాజకీయాలు వచ్చాయని, వీటిని మార్చేందుకే మీ బిడ్డ అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాడని తెలిపారు. ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో అది చేస్తాం ఇది చేస్తామని చెప్తారని, ఆ తరువాత మ్యానిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తారని వివరించారు. వృద్ధులతో సమావేశమైన సందర్భంగా పెన్షన్ అందుకునేవారు వలంటీర్లు మొన్నటి వరకు పెన్షన్లు ఇంటికే తెచ్చి ఇచ్చారని, చంద్రబాబు చేసిన పనితో ఈ నెల పెన్షన్ కోసం అనేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. మాకు వలంటీర్ల వ్యవస్థే కావాలని, దానిని కొనసాగించాలని జగన్‌తో పేర్కొన్నారు. ఇంటి నుంచి బయటకు రాలేకపోయినా మంచం మీద నుంచి పైకి లేవలేకపోయినా వలంటీర్లు వచ్చి డబ్బులు ఇవ్వడం మాకు సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. గతంలో జన్మభూమి కమిటీ సిఫార్సు చేసిన వారికే పెన్షన్ వచ్చేదని, జగన్ పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వస్తుందని తెలిపారు. అనంతరం

వెంకటాచలం నుంచి కురిచేడు రోడ్డు మీదుగా జగన్ బస్సు యాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత వెంకట లక్ష్మమ్మ మృతి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని హెచ్ఎంపాడు గ్రామంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు గంటా వెంకటస్వామిరెడ్డి సతీమణి వెంకట లక్ష్మమ్మ అనారోగ్యముతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు ముక్కు జై సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,గాయం కృష్ణారెడ్డి, తాతపూడి బుజ్జి, కత్తి తీరుపాలు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వెంకట లక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దద్దాల నారాయణ యాదవ్‌ను ఆశీర్వదించండి

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : మీలో ఒకడు..అతి సామాన్యుడు.. కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్‌ను ఎంపిక చేశానని, ప్రజలందరూ ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం పొదిలిలో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో కనిగిరి వైసీపీ అభ్యర్థి నారాయణ యాదవ్ ను బహిరంగ సభ వేదికపై ప్రజలకు పరిచయం చేశారు. అదేవిధంగా ఒంగోలు పార్లమెంటు వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పరిచయం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాళ్లకు నమస్కరించి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి : వైద్యాధికారి బాలయ్య

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రాష్ట్రంలో మండుతున్న ఎండలతో 40 డిగ్రీల పైగా ఉష్ణోగ్రత ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి ఎస్పీ బాలయ్య కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పగటిపూట 11 గంటల తరువాత బయటికి రాకూడదని అత్యవసరమైతే తప్ప బయట తిరగకూడదన్నారు. నూలు బట్టలు ధరించాలని తలకు ఎండ తగలకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ ఎండ దెబ్బ గురైనట్లయితే మంచినీళ్లు మజ్జిగ ద్రావపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని శరీరం పొడిబారకుండా చూసు కోవాలన్నారు. చన్నీటితో ముఖము శరీరాన్ని కడుకోవాలని ఓఆర్ఎస్ కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాపించాలన్నారు. వడదెబ్బ తీవ్రమైతే వెంటనే దగ్గరలోని డాక్టర్ను సంప్రదించాలని సూచనలు సలహాలు చేశారు.

దాహార్తిని తీర్చిన మాజీ కౌన్సిలర్

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం మాజీ కౌన్సిలర్ బొగ్గవరపు శ్రీలత సద్గురు మూర్తి రామాలయం వీధి, ఎల్ యం కే స్కూల్ విధుల్లో ఉచితంగా మంచినీటిని సరఫరా చేయడంతో స్థానికులు అభినందించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి కనిగిరి అన్ని వార్డుల్లో నీటి ఎద్దడి లేకుండా చొరవ చూపాలని ప్రజల కోరుతున్నారు.

ఎండలతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తీవ్రమైన మండుతున్న ఎండలు కాస్తున్నందున వడదెబ్బ తగలకుండా ఉండాలని, ముండ్లమూరు, మారెళ్ళ వైద్యాధికారులు ఎం జాస్మిన్, జె వెంకటేశ్వర రెడ్డి, బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్లు సూచించారు. ముండ్లమూరు,మారెళ్ళ ఆరోగ్య కేంద్రాలలో విలేకరులతో మాట్లాడుతూ తీవ్రమైన ఎండ వేడిమితో చాలామందిలో మైకం, ఆందోళన, వికారం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా పగటిపూట 12 గంటల నుండి 3గంటల వరకు నీడ ఉన్నచోట ఉండాలన్నారు. అత్యవసర సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. శరీరం ఎక్కువగా అలసిపోకుండా చూసుకోవాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, మజ్జిగ. లస్సి, లేదా ఒక గ్లాసు నీటిలో చిటికెడు ఉప్పు ,రెండు టీ స్పూన్లు చక్కెర వేసి తాగాలన్నారు. తలకు ఎండ తగలకుండా, చెవుల లోకి వేడి గాలి పోకుండా కండువా కప్పుకోవాలని, గొడుగు, నీళ్ల బాటిల్ వెంట ఉంచుకోవాలన్నారు. పొలం వెళ్ళిన వ్యవసాయ రైతులు, గేదెలను పొలం తోలుకు వెళ్లిన యజమానులు ఎండకు ఉండకుండా చెట్ల కిందకు చేరి నీడ లో ఉండాలన్నారు.

వడదెబ్బ లక్షణాలు : ఎండ దెబ్బకు గురైనట్లయితే వెంటనే సరైన చికిత్స తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల పరిస్థితి దిగజారకుండా ఉంటుంది. కొంచెం మైకంతో పాటు తల తిరుగుతున్న అనుభూతి ఉంటుంది. తలనొప్పి మైకం ఉంటుంది. ఏకాగ్రత ఉండదు. బలహీనత కండరాల నొప్పి విపరీతమైన దాహం, కడుపులో తిప్పుతున్న అనుభూతి, వాంతులు.

విరోచనాలు, అతిసారం తగలకుండా ముందస్తు జాగ్రత్తలు : ఎండలో బయటకు వెళ్లేవారు టోపీలు, తల కండువా వెంట ఉండాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం5 గంటల వరకు బయటకు వెళ్లకపోవడం మంచిది. ప్రతి అరగంటకు ఒకసారి 300 మిల్లీ లీటర్ల చొప్పున రోజుకు ఐదారు లీటర్లు నీటిని తగ్గకుండా తాగాలి. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, గ్లూకోస్ నీరు తీసుకోవడం మంచిది. నూనె పదార్థాల వాడకం తగ్గించాలి, పండ్లు, పండ్ల రసాలు తాగాలి. శరీరం లవణాలను కోల్పోకుండా ద్రవపదార్థాలు తీసుకోవాలి, ఉప్పు వేసిన ద్రవాలు ఇవ్వాలి. చమటను గ్రహించే వదులైన కాటన్ దుస్తులను ధరించాలి.

పులి శాంతిని అభినందించిన సీఎం జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపల్ చైర్మన్ పులి శాంతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ఆమెను అభినందించారు. ఆదివారం మధ్యాహ్నం చర్చి సెంటర్లో జరిగిన బస్ రోడ్ షోలో పులి శాంతి, ఎస్వీఎస్ గోవర్ధన్ రెడ్డి దంపతులు భారీ ర్యాలీగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో పులి శాంతిని పిల్లలు శ్రేష్ఠ, సహస్రాలను బస్సులో అనుమతించి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రచార కార్యక్రమాల గురించి వివరించటంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రశంసించారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాబురావు పులి వెంకట రెడ్డి, పులి రమణారెడ్డి కుటుంబ రాజకీయ నేపథ్యం గురించి జగన్ వివరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా పులి శాంతిని పిలిపించి మాట్లాడటంతో పులి కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తం చేశారు.

గ్రామాల అభివృద్ధికి టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర- సంతనూతలపాడు : గ్రామాలు అభివృద్ధి జరగాలంటే గెలిపించుకోవాలని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బిఎన్ విజయకుమార్ తెలిపారు. మండలంలోని మద్దూరు గ్రామం నందు సోమవారం జరిగిన ఆత్మీయ సమావేశం కార్యక్రమంని ముఖ్యఅతిథి హాజరై సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం వైసీపీ పాలనలో అదో గతిపాలైందని సంక్షేమ అభివృద్ధిని మరిచి రాష్ట్రంలో మహిళలు పేదలపై దాడులు దౌర్జన్యాలు హింసలు అక్రమాలకు పాల్పడ్డారే తప్పక ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి సెక్రెటరీ అడకా స్వాములు మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు ఫణీంద్ర సువ్వుల మీరయ్య మాజీ ఎంపీటీసీ మాలకొండయ్య రావులపల్లి సురేష్ టిడిపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, EMMADISETTY BALA NARAYANA (Old Name), S/o. IMMADISETTY NARAYANA, Resident of Door No.5-107, Naidupeta, Gotlagattu, Konakanamitla, Prakasam District - 523246, Andhra Pradesh. I have changed my name as IMMADISETTY BALA NARAYANA (New Name) S/o. IMMADISETTY NARAYANA. Hereafter my name is known as IMMADISETTY BALA NARAYANA (New Name) S/o. IMMADISETTY NARAYANA.

నీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు వినతి

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసిపల్లిలో నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ 15 కుటుంబాలకు చెందిన పేదలు సోమవారం మండల పరిషత్ కార్యా లయం అధికారులకి వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి పాలకేంద్రం ఎదురుగా ఉన్న దళితులు బీసీలు సుమారు 15 కుటుంబాలవారు జీవిస్తున్నామని వీరందరికీ సాగర్ నీరు మాత్రమే దిక్కని మార్చి 5వ తేదీన వచ్చిన సాగర నీళ్లు ఇప్పటివరకు 35 రోజులుగా రావటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 15 కుటుంబాల వారికి కేవలం సాగర్ నీరే శరణ్యమని వీరికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గం లేదని ఈ విషయం అధికారులు కూడా తెలుసుకొని సాగర్ నీరు సక్రమంగా రావటం లేదని అసలే వేసవి కాలం కావడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని దీంతో మినరల్ వాటర్ కొనుక్కొని తాగాల్సి వస్తుందని పేదలు దళితులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు పశువులు మేపుతూ జీవనం సాగిస్తున్నారని మరికొందరు రోజువారి వేతనంతో పనులకు వెళుతున్నారని వీరందరికీ నీళ్లుకొనాలంటే ట్యాంకరు 500 రూపాయలు చొప్పున ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా పేదలు సాగర్ నీటి కోసం ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గతంలో వారానికి ఒకసారి సాగర్ నీళ్లు వచ్చేరోజుల్లో కూడా సర్దుబాటు చేసు కునేవారకునీ ప్రస్తుతం మా కాలనీకి సాగర్ జలాలు వచ్చి 35 రోజులు దాటినప్పటికీ అధికారులు స్పందించకపోవడం దారుణం అన్నారు. శివరాత్రికి ముందు సాగర్ నీరు వచ్చినప్పటికీ మరల ఉగాదినాటికి కూడా నీరు రాకపోవడం దారుణమని బాలమ్మ అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించక పోతే ఆందోళన చేస్తామని తెలిపారు. అర్జీ ఇచ్చిన వారిలో బాలమ్మ మహేష్ ప్రేమ్ చందు కొండమ్మ ఉన్నారు. వీరికి సూపరింటెంట్ నాగమణి మీ కాలనీలో ఏర్పడిన నీటి సమస్యను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా మోచర్ల నాగలక్ష్మి అను నేను నాకు వివాహము కాకముందు వున్న ఇంటిపేరు కె.బి.ఎం. నాగలక్ష్మిను నా వివాహం జరిగిన పిదప "మోచర్ల"గా మార్చుకొనుట జరిగినది. కావున నాపేరు మోచర్ల నాగలక్ష్మిగా వాడుకలోకి వచ్చివున్నదని తెలియ చేయుటమైనది.

మోచర్ల నాగలక్ష్మి,
భర్త శ్రీనివాసరావు, డోర్ నెం. 1-92/2, విద్యానగర్, 7వ లైను, భాష్యం స్కూలు వద్ద, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ, ప్రకాశంజిల్లా.
సెల్ : 9398891070

గిద్దలూరు అభివృద్ధికి టీడీపీని గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి శ్రీమతి పుష్పలీల ప్రజలను కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా 10వ రోజు, గిద్దలూరు పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటికి తిరిగి టిడిపి, జనసేన, బీజేపీ మ్యాని ఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు పట్టణంలో అశోక్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలని, ప్రజలకు సమస్య వచ్చిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి మరియు ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : వేసవికాలంలో విపరీత మైన ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహం తీర్చేందుకు తన సొంత నిధులతో సోమవారం మండలంలోని దరిమడుగు గ్రామంలో గ్రామ సర్పంచి బట్టగిరి గౌతమి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చల్లని త్రాగునీరు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గౌతమి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం 46 డిగ్రీల ఎండ తీవ్రత ఉన్నందున రోడ్డుపై వెళు న్న పాదచారులు దాహార్తి తీర్చడం కొరకు స్థానిక దరిమడుగు వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అందరూ వినియోగించు కోవాలని కోరారు. దాహం తీర్చుకున్న ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం జగన్‌ను కలిసిన ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ బస్సు యాత్రలో భాగంగా ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని హనుమంతునిపాడు మండల పరిధిలోని ఉన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మంగళవారం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్స వాలతో, సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

టీడీపీ అధికారంలోకి రాగానే తొలి పింఛను రూ.7వేలు

- ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య
- వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు



విశాలాంధ్ర-పొన్నలూరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి పెన్షన్ 7000 రూపాయలు అందిస్తుందని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కొండపి నియోజకవర్గ వివిధ రంగాల వృత్తి నిపుణుల ఆత్మీయ సమావేశంలో పలు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు ఎమ్మెల్యే స్వామి, సత్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఇరువురు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పెన్షన్ 4000 చేయడంతో పాటు అదే పెన్షన్ను ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. దీంతో వృద్ధులకు జూన్ నెల పెన్షన్ 7000 వస్తుందని, అలానే వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అందరికీ సమానమైన గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే స్వామి పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా నుంచి అత్యధికంగా వలసలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకాశం జిల్లాను ఫార్మ హబ్‌గా మార్చి స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొండపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని, ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్యాపిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో విప్పగుంట గ్రామానికి చెందిన కొంకా కొండలరావు, వరపర్ల మహేంద్ర తో పాటు ఆరు కుటుంబాల వారు, ముళ్ళమూరివారిపాలెం గ్రామానికి చెందిన నల్లారి మహేష్, నల్లారి రమేష్ తోపాటు వారి కుటుంబ సభ్యులు చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కాటంరాజు ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే 'అన్నా'

విశాలాంధ్ర-మార్కాపురం : ఉగాది పర్వదినం సందర్భంగా పశ్చిమ ప్రకాశంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న ప్రముఖ చారిత్రాత్మక ఆలయమైన కాటమరాజు దేవస్థానాన్ని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సోమవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి చేరుకున్న అన్నా రాంబాబుకు దేవస్థానం నిర్వాహకులు, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్ అధ్వర్యంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ నల్లమల అటవి ప్రాంతంలో కొలువై ఉన్న కాటమరాజు దేవస్థానంతో గత నాలుగు దశాబ్దాలుగా తనకు అనుబంధం ఉందని అన్నారు. పలు సందర్భాల్లో ఉగాది ఉత్సవాల సందర్భంగా జరుగు వేడుకల్లో తాను స్వయంగా పాల్గొన్నానని అన్నారు. కాటంరాజు ను దర్శించుకున్న ప్రతి సందర్భంలో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తుందని ఆయన గుర్తుచేసుకున్నారు. కాటమరాజు చరిత్ర సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు.

అంబేద్కర్ జయంతి సభను అధికారికంగా నిర్వహించాలి

నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్ని అధికారికంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి వేడుక నిర్వహణకు ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 5 న జరిగిన జగ్జీవన్ రామ్ జయంతికి లక్ష రూపాయలు, ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలకు లక్ష రూపాయలను మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ ఒకటవ తారీఖున జారీ చేసిన ఆదేశాల్లో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ, జగ్జీవన్ రామ్ జయంతి అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహిం చేందుకు, రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ, మార్గదర్శకాలను కూడా జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వులు కలెక్టరేట్ కు రెండవ తారీకు, డిడి సోషల్ వెల్ఫేర్ కార్యాల యానికి మూడవ తారీకు వచ్చాయన్నారు. ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు జగ్జీవన్ రామ్ జయంతిని కేవలం దండలతో సరిపెట్టి, మొక్కుబడిగా నిర్వహించారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతిని కూడా మొక్కుబడిగా నిర్వహిస్తామంటే సహించేది లేదన్నారు. అంబేద్కర్ భవన్లో సభ జరపాలని నాగేంద్ర జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమారును డిమాండ్ చేశారు.

సీఎం జగన్ రోడ్ షోకు తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-కురిచేడు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం సిద్ధంకు బస్సు యాత్ర ద్వారా కురిచేడు వస్తున్నాడు. మండలంలోని వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బూచేపల్లి అభిమానులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు మహిళలు వృద్ధులు పెద్ద ఎత్తున కురిచేడు సెంటర్‌కు చేరుకున్నారు. ఆదివారం రాత్రి వెంకటచలంపల్లె వద్ద బస చేసి ఉదయం 12 గంటలకు సిద్ధం బస్సు యాత్ర ద్వారా రహదారి వెంట గ్రామాల్లో సైతం పలకరిస్తూ మండలంలోనికి బోధనంపాడు గ్రామానికి ఒంటిగంటకు చేరారు. అక్కడనుండి కురిచేడు ఎంట్రన్స్‌లో ఉన్న శ్రీనివాస్ నగర్ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయానికి చేరు కొనగా దర్శి నియోజకవర్గ ఇన్చార్జి మరియు వైఎస్ఆర్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గజమాలతో సత్కరించి అక్కడ నుండి బస్సు టాప్‌పై ఊరేగింపుతో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అలాగే ఒంగోలు వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు ఎంపీగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందరూ కలిసి డప్పు మేళాల వాయిద్యాలతో ఊరేగింపుతో సెంటర్ ప్రధాన కోడలికివచ్చారు సెంటర్ మొత్తం జనాలతో నిండి ఉండగా జగన్మోహన్ రెడ్డి ఆనందంతో ప్రజలకు చిరునవ్వులతో చేతులెత్తి దండం పెట్టి ఇక్కడ నుండి పల్నాడు జిల్లా వినకొండకు ప్రయాణమయ్యారు. కురిచేడులో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసు గట్టి చర్యలు చేపట్టారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి :హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న పేద బడుగు బలహీన వర్గాలకు మంచి చేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కూటమిని తరిమికొట్టి మరొక సారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కార్యకర్తలు నడుము బిగించాలని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొనిదెన గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలోనీ యువతీ యువకులు వృద్దులు మహిళలు భారీగా తరలివచ్చి హనిమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్లతో ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చా రన్నారు. ఎన్నికలలో జగనన్నను ఎదుర్కొనే ధైర్యం లేక ప్రత్యక్ష పార్టీలు కూటమిగా వస్తున్నారని కేవలం అధికార దాహంతో కూటమిగా ఏర్పడ్డారు తప్ప ప్రజలకు మంచి చెయ్యాలనే ఆలోచన లేదన్నారు.మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించేందుకు కార్యకర్తలంతా తనకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనేయ ప్రసాద్ రెడ్డి,మండల కన్వీనర్ ముద్దపాట్టి చంద్రశేఖరరావు (శంకరన్న), సంత మాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచపు సుబ్బాయమ్మ రాఘవరావు,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, కొనిదెన గ్రామ సర్పంచి తన్నీరు లేపాక్షి విష్ణు,సర్పంచులు జూపల్లి రాఘవరావు,ఏల్చూరి శివపార్వతి హరిబాబు,పసల అంజలి నాగేశ్వర రావు,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి,మంచాల శ్రీనివాస్ రెడ్డి,ఏల్చూరి రవీంద్రబాబు,కె శంకర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల స్వావలంబనకు రోటరీ చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: మహిళల స్వావలంబనకు రోటరీ చేయూత ఇస్తుందని రోటరీ క్లబ్ ఒకేషనల్ చైర్మన్ రావి సత్యనారాయణ తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో సోమవారం కుట్టు మిషన్ శిక్షణ తీసుకొన్న వారికి ఉచితంగా మిషన్లను రోటరీ, తనా సంస్థ సంయుక్తంగా అందించారు. అమెరికాలోని తానా సంస్థ వారికి రోటరీ ప్రతినిధులు ధన్యవాదములు తెలిపారు. రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోట శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, గడిపాటి శ్రీనివాసరావు, రమేష్‌చంద్ర, వైఎస్ఎంపిపి కోట ప్రసన్న, కుట్టు మిషన్ శిక్షకులు దగ్గుబాటి రాజ్యలక్ష్మీ, ఎన్నారై కొల్లా అశోక్ ఉన్నారు.

టీడీపీలోకి చేరిన కాలనీవాసులు

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని నాగుల పాలెం ఎస్సీ కాలనీ వాసులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఏలూరి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పార్టీ విజయానికి కృషిచేస్తామని తెలిపారు. కారంచేడు మండలం ఆదిపూడి గ్రామానికి చెందిన బత్తుల రామారావు, పారి వినోద్, యేసుపాదం, ధనరాజుపల్లి నాగరాజు కుటుంబాలు టీడీపీలో ఏలూరి సమక్షంలో చేరాయి. నియోజకవర్గంలో టీడీపీలో చేరికలు జరుగుతున్నాయి.

యువత సమావేశం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: మాగుంట కార్యాలయంలో ఒంగోలులో ఈ నెల 14న ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్ నందు జరుగు టీడీపీ -జనసేన- భారతీయ జనతా పార్టీ యువత సమావేశానికి సంబంధించి పోస్టర్‌ను ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు మాగుంట రాఘవ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో గొల్లపోలు ఒంగోలు ప్జ చైతన్య,ముత్యాల కళ్యాణ్, జొన్న వెంకట్, నగభువనేశ్వర్, టి. డి. పి అభిమానులు, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

అపెక్స్‌లో ఉగాది ఉత్సవాలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక సుజాతనగర్ లోని అపెక్స్ హైస్కూల్లో ఈరోజు ముందస్తు ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చిన్నారులు మన తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేటట్టుగా కొత్త వస్త్రాలను ధరించి క్రోధి నామ సంవత్సర ఉగాదికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కే శివకోటి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాదిని ప్రపంచంలోని తెలుగు వారంతా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఉగాది పచ్చడి లోని షడ్రుచులు తీపి, పులుపు, కారం, వగరు, చేదు, ఉప్పు ప్రతి మానవుని జీవితంలో కూడా తీపి ఆనందానికి చిహ్నం అని చేదు బాధలకు చిహ్నమని కారం కోపానికి చిహ్నమని వగరు మనల్ని మంచి వైపు నడిపించడానికి చిహ్నం అని ఉప్పు మన జీవితంలో జరిగే ఒడిదుడుకులకు చిహ్నమని ప్రతి ఒక్కరికి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్‌లు, ఇన్‌ఛార్జిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రమేష్‌కు ఘననివాళులు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని 2వ వార్డు, రాజా నగర్‌లో అనారోగ్యంతో మరణించిన సత్యేలి రమేష్ భౌతికకాయానికి గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితో పాటు పట్టణ టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

ఉగాది కొత్త వెలుగు నింపాలి

- సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ముందస్తుగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ,మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీపి చేదు కలగలిపి నదే జీవితమని కష్టం సుఖం ఉంటేనే నిజమైన జీవితం అని ఆ జీవితంలో ఆనందోత్సవాలని పూయించేందుకే వచ్చేదే ఉగాది పర్వదినం అని ఉగాది కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

-ముప్వ రంగసాయి యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం గ్రామస్తులు టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వ రంగ సాయి యాదవ్ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రంగసాయి మాట్లాడుతూ తీపి చేదు కలగలిపినదే జీవితమని కష్టం సుఖం ఉంటేనే నిజమైన జీవితం అని ఆ జీవితంలో ఆనందోత్సవాలని పూయించేందుకే వచ్చేదే ఉగాది పర్వదినం అని వారు ఆకాంక్షించారు.

ఆనందోత్సవాలు పూయించేందుకే ఉగాది

- ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల ఎంపీపీ గాయం సావిత్రి ముందస్తుగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ తీపి చేదు కలగలిపినదే జీవితమని కష్టం సుఖం ఉంటేనే నిజమైన జీవితం అని ఆ జీవితంలో ఆనందోత్సవాలని పూయించేందుకే వచ్చేదే ఉగాది పర్వదినం అని ఉగాది కొత్త వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

బీసీల సమైక్యంతో

టీడీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

-తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు,జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలోని బీసీలందరూ సమైక్యంగా ప్రకాశం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను మరియు ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఒంగోలులోని ప్రకాశం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన బీసీ సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లాలోని పార్లమెంట్ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ బీసీలను చట్టసభలలో తగిన గుర్తింపు ఇచ్చి రాజకీయ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దిన టీడీపీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బీసీలకు సముచిత ప్రాధా ఉంటుందని దీనిని బీసీ ప్రజలందరికీ వివరించి చెప్పాల్సిన బాధ్యత బీసీ సాధికార కమిటీ అధ్యక్షులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఉందని తెలిపారు. రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు రాష్ట్ర నాయీబ్రాహ్మణ కమిటీ సభ్యులు పిల్లుట్ల సుధాకర్, రాష్ట్ర ముదిరాజ్ కమిటీ సభ్యులు ఈర్ల విజయ్ కుమార్ రాజు, రాష్ట్ర చాట్టాడ శ్రీ వైష్ణవ కమిటీ సభ్యులు టి.లక్ష్మీ నారాయణ, ఒంగోలు పార్లమెంట్ బీసీ వడ్డెర సాధికార కమిటీ అధ్యక్షులు బి.వెంకట రత్నం, యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు పులివర్తి సాయిబాబా, రజక కమిటీ సభ్యులు పురిమెట్ల ఎల్లయ్య, వడ్డెర సాధికార కమిటీ సభ్యులు వల్లెపు కోటేశ్వర రావు, ఉప్పు బాబులు పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మాదిగలు టిడిపిలోనే కొనసాగుతున్నారని, మాదిగల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపిల ఒంగోలు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు పూర్తిస్థాయిగా సహకరిస్తామన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చేసింది టిడిపి నే అన్నారు. అయితే సుప్రీంకోర్టు చట్టం పార్లమెంటులో ఆమోదం పొందాలని చెప్పిన కారణంగా ఎస్సీ వర్గీకరణ నిలిచింది అన్నారు. మాదిగలకు జగన్ చేసిన మేలు ఏమీ లేదన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీలను జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. మంద కృష్ణ మాదిగ రాజకీయ పార్టీ నాయకులు కండువాలు మార్చలేదని, కేవలం ఎమ్మార్పీఎస్ కండువాతోనే ప్రభుత్వాలతో పోరాటాడుతున్నారు. అటువంటి వ్యక్తిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గం టిడిపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గ కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలోటిడిపి నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతియుత ఎన్నికలకు సహకరించాలి

విశాలాంధ్ర -చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల ప్రకారం చీరాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ ఉత్తర్వులు అనుసరించి రానున్న సార్వత్రిక ఎన్నికల ముందు జాగ్రత్తలో భాగంగా చీరాల రెండవ పట్టణ సిఐ జి సోమ శేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది తో చీరాల టూ టౌన్ పరిధిలోని రామ్ నగర్, ఆదినారాయణపురం, న్యూ కాలనీలలో పోలీసు కవాతు నిర్వహించారు. పెట్రోలింగ్ చేస్తూ వాహన తనిఖీలను నిర్వహించారు. అక్కడి ఏరియా పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు వారి ఇంటి వద్దనే కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరగబోయే ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారాన్ని పోలీస్ వారికి తెలిపి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని ప్రజలను కోరారు.

వైసీపీలో చేరిన 40 కుటుంబాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలువురు టిడిపిని వీడి సోమవారం అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి హనిమిరెడ్డి పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కొనిదెన గ్రామంలో షేక్ బుడే ఆధ్వర్యంలో 35 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.చెన్నుపల్లి గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా,పలువురు కార్యకర్తలు టిడిపిని వీడి వైకాపాల చేరారు.ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సార్వత్రిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కావాలంటే మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనేయ ప్రసాద్ రెడ్డి సంతమగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచపు సుబ్బయ్య రాఘవరావు మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖరరావు సర్పంచులు తన్నీరు లేపాక్షి విష్ణు,ఏల్చూరి శివపార్వతి హరిబాబు,జూపల్లి రాఘవరావు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అమరావతి మైదానంలో జరిగిన ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై ఉపవాస దీక్షను విరమించి దువా చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నమాజు చేశారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని కోరే తెదేపా ప్రభుత్వం రావాలని ఉగ్ర ఆకాంక్షించారు. అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా వడ్డించారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు రోజా ఉండటం హర్షించే విషయం అన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పంచమటుంది సెక్రెటరీ సయ్యద్ యాసిన్ ,షేక్ ఫిరోజ్, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, షేక్ ఇస్మాయిల్, ఐ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ జంషీర్ అహ్మద్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, మాజీ కౌన్సిలర్ షేక్ జిలాని, షేక్ గౌస్ బాషా, షాకీర్, సుజల రహిమాన్,ఐస్ క్రీమ్ కాజా ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వలసల జోరు

విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జనం మద్దతు పెరుగుతుంది. పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరికి జనం జై కొడుతున్నారు. రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించేందుకు వైసీపీ నుంచి నాయకులు కార్యకర్తలు ఊర్లకు ఊర్లు పెద్ద ఎత్తున ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. సౌమ్యుడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి వెంట కలిసి నడుస్తూ అభివృద్ధి కరుడుగట్టిన వైసీపీ నేతలు సైతం మేము సైతం వేలూరి వెంట అంటూ ముందుకు నడుస్తున్నారు. దీంతో పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నారు. ప్రతినిత్యం అనేక గ్రామాల నుంచి వందల సంఖ్యలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు.

వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తు న్నారు. చిన్నగంజాం బాపయ్య నగర్ కు చెందిన కొక్కిలిగడ్డ పోలయ్య, ఐల ఆంజనేయులు, కొక్కిలిగడ్డ అక్కేశ్వరరావు, కొక్కిలిగడ్డ అంకయ్య, భూమిడి రవీంద్ర, కొక్కిలిగడ్డ రాజారావు, ఐల శ్రీను, కొక్కిలిగడ్డ పరిశుద్ధరావు, వల్లభూని నరేంద్ర, రేవు ఆదినారాయణ, కొక్కిలిగడ్డ ఏడు కొండలు, కొక్కిలిగడ్డ మరియమ్మ, రేవు లావణ్య, కొక్కిలిగడ్డ బ్రహ్మయ్య, వల్లభనేని ఆదాం బాల,ఐల వెంకటమ్మ, కొక్కిలిగడ్డ శేషమ్మ, వల్లభనేని లక్ష్మి, సంకె నారాయణ, కొక్కిలిగడ్డ ఏడుకొండలు, రేవు బాబులు, కొక్కిలిగడ్డ కోటేశ్వరరావు లు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. కడవకుదురు నుంచి కడవకుదురు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, దోమందుల వెంక టేశ్వర్లు, దోమందుల కోటేశ్వరరావు, చిలక స్వప్న కుమార్, సుంకర వినోద్ కుమార్, కుమ్మ ఆదాములు, బలసానిసోమయ్య..మురుకుపూడి మధుబాబు, పంది లాజర్, పంది మంగయ్య, చుండూరి నరేష్, రేపూరి దావీదు, ఈతముక్కల లక్ష్మయ్య, రేపూరి తదితరులు సాంబశివరావు సమక్షంలో టీడీపీలోకి చేరారు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

టీడీపీ హయంలోనే చేనేతల అభివృద్ధి

- మద్దులూరి మాల కొండయ్య

విశాలాంధ్ర -చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే చేనేతల అభివృద్ధి జరిగిందని చీరాల నియోజక వర్గ తెదేపా, భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు. మండలం లోని దేవాంగపురి గ్రామపంచాయతీలో ఉన్న హస్తినాపురం వాటర్ ట్యాంక్ రోడ్డు నందు చేనేత ఆత్మీయ సదస్సు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేనేతకి మంచి ఆదరణ లభిస్తుందని చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కలుగజేయుటకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని అన్నారు. చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని, చేనేత కార్మికుల ఉపాధికి, బీసీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. చేనేత ఉపవృత్తుల సంక్షేమానికి కృషి చేస్తామని తమను ఆదరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను, శాసన సభ్యునిగా తనను బలపరచ వలసినదిగా అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, శ్రీరామ రమేష్, గంజి పురుషోత్తం, కౌతరపు జనార్దన్ రావు, పృథ్వీ వెంకటేశ్వర్లు, బండారు సాంబశివరావు, సజ్జ రేణుకేశ్వరరావు, ఉమ్మటి విశల్ నాగేంద్రం, గుంటూరు రాంబాబు, సజ్జ హేమ సుందరరావు, పెండెం లింగమూర్తి, పెద్ద ఎత్తున చేనేత కార్మికులు, తెలుగుదేశం పార్టీ, భాజపా, జన సేన నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నా తమ్ముడు శివని ఆశీర్వదించండి: జగన్

విశాలాంధ్ర-దర్శి : ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం రోడ్డు షో ఆదివారం దర్శి పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం రోడ్డు షో లో సీఎం జగన్మోహన్ రెడ్డి మా ట్లాడుతూ దర్శ అభ్యర్థి నా తమ్ము డు శివని అందరూ ఆశీర్వదించండి అని దర్శి నుంచి నా తమ్ముడు శివకి టికెట్ ఇస్తున్నాము యువ కుడు ఉత్సాహవంతుడు మీ అందరి పరిచయస్తుడు ప్రజాబలం ఉన్న వ్యక్తి మంచి మనసు ఉన్న వ్యక్తి మీ అందరి చల్లని దీవెనలు ఆశీస్సులు శివ పై ఉంచాల్సిందిగా మరింత మెజార్టీతో గెలిపించాల్సిందిగా మీ అందరిని సవ్వంగా ప్రార్ధించు చున్నాను అని అన్నారు. జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ, సర్పంచు శ్రీనివా సరావు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీకి యానాది సంఘం మద్దతు

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని రామన్నపేటలో పలు యానాదిసంఘ పెద్దలు వేటగిరి సంజీవరావు ఆధ్వర్యంలో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ను కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలిపి వారి సంపూర్ణ మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలిపారు. ఈ సందర్భంగా చీరాల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్ మాట్లాడుతూ మనమందరం కలిసి సైనికుల వలే పనిచేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఈగ రమేష్, పొట్లూరి మహా లక్ష్మయ్య, కందేటి రమణమ్మ, కత్తి పోలయ్య, చేవూరి దుర్గమ్మ,కోనేటి నాగేశ్వరరావు, వేటగిరి వెంకటేశ్వర్లు, చేవూరి శ్రీను, మేకల ఎలీషా, సీహెచ్.రాఘవేంద్ర ప్రసాద్,కత్తి రాయుడు,షేక్ ఫాతిమా,పకులచిన్న కేశవులు,చింతలపూడి చంద్రమ్మ, కత్తి ఆదాము, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, దొప్పలపూడి రాజ శేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పన్నెం డు మంది వైసీపి నుండి టీడీపీలో చేరారు. వారిని పార్టీ కండువాను వేసి టీడీపి కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ టీడీపిలోకి స్వాగ తించారు. కనపర్తి కాంతయ్య, ప్రసాద్, కాగిత అలెగ్జాండర్, రమేష్, గజ్జెలపూడి మేషేక్, ప్రేమియ్య, యేసుబాబు, ప్రవీణ్, గొర్రుముచ్చు దిలీప్, చల్లపల్లి ప్రసాద్, కాగిత జీవరత్నం, చల్లపల్లి తేజ పార్టీలో చేరారు.

టీడీపీ కార్యకర్తకి ఘన నివాళి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతి వెలమవారి వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు 18వ వార్డు బూత్ కమిటీ సభ్యుడు, జూపల్లి కోటేశ్వరరావు మాతృమూర్తి జూపల్లి పేరమ్మ(78) సంవత్సరములు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో స్వర్గస్తురాలైనారు. పేరమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలం సమయంలో తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా ఉండి పని చేశారు. పేరమ్మ మృతి పట్ల దర్శి సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వెల్లబుచ్చారు. ఆమె మృతికి దర్శి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తరపున భర్త కడియాల లలిత్ సాగర్ సంతాపం వ్యక్తం చేస్తూ వాళ్ల కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

సంపద సృష్టించటం చంద్రబాబుతోనే సాధ్యం

- ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసని, అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు తెలియచేశారు. నియోజకవర్గ పర్యటన లో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలంలోని జమ్ములపల్లె, ఆదిమూర్తిపల్లె, అంకాలమ్మపల్లె, ఉయ్యాలవాడ, సింగంపల్లె, లింగాపురం, సూరెపల్లె, విట్టమూర్తిపల్లె, గడికోట, దేవనగరం, సంజీవ రాయునిపేట, దంతెరపల్లె, పరమేశ్వరనగర్, అంక రెడ్డిపల్లె, ఓబులాపురం, దొడ్డంపల్లె, ముండ్లపాడు, గ్రామాలలో పర్యటన కొనసాగిస్తూ అవ్వ, తాతలు, అక్క, చెల్లెమ్మలు, మహిళలు, గ్రామ పెద్దలను కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుతూ, నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరు అని, సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందించటం జరుగుతుందన్నారు, యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పింఛన్ల విష యంలో వైఎస్సార్సీపీ శవ రాజకీయాలు చేసింద న్నారు. 2014-2019 మధ్యకాలంలో టీడీపీ సుప్రీంకోర్టులో కూడా దీని కోసం పోరాడింది. ముస్లింల కోసం గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ మళ్లీ ప్రారంభమవుతాయి. పేద ప్రజలకు టీడీపీ హయాంలో 12 లక్షల 50 వేల టిడ్కో ఇళ్లు కట్టించాము. రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచక పాలనకు అంతం పలకాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన ఇన్ఛార్జ్ బెల్లంకొండ సాయిబాబు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ పి.రంజి త్ బాషా చెప్పారు. ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రి సేకరణ, కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ, నామినేషన్ పత్రాల ముద్రణ, రాజకీయ పార్టీలకు అందించే ఓటర్ల జాబితా ముద్రణ శరవేగంగా చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎం యంత్రాలు, ఎన్నికల సిబ్బంది తరలింపు కొరకు వాహనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములు మూడు రోజుల్లో సిద్ధం చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ నివేదికలు ఎప్పటికప్పుడు కమిషన్ కు పంపాలన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కొరకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. సి-విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓటు హక్కు వినియోగంపై స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్, గ్రీవిన్స్ సెల్, వివిధ విభాగాల ప్రత్యేక సెల్ పనితీరు, ఎక్స్పెండచర్ కమిటీ పనితీరుపై ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఏఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి ముందస్తుగా కనిగిరి నియోజక వర్గ ప్రజలకు మరియు మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తీపి చేదు కలగలిపినదే జీవితమని కష్టం సుఖం ఉంటేనే నిజమైన జీవితం అని ఆ జీవితంలో ఆనందోత్సవాలని పూయించేందుకే వచ్చేదే ఉగాది పర్వదినం అని ఉగాది కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమ వారం తెలిపారు. షడ్రుసుల సమాలనంతో ప్రా రంభమయ్యే ఉగాది కనిగిరి ప్రజలకు నూతన సంవత్సర శోభనం తెస్తూ కొత్త లక్ష్యాలకు ఆలోచనలకు ఉజ్వల భవిష్యత్తుకు సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని అన్నా రు. కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు జరగాలని అన్నారు. నియోజకవర్గం ప్రజలు ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయు రారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.

వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలోని 8,10,11,12 వార్డులో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఖాసిం, నీలిశెట్టి వెంకటరావు, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వాలంటీర్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నపుడు రాజకీయ పార్టీలు నిర్వ హించే కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన రాదని హెచ్చరిక జారీ చేశారు. అయితే వీటిని మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకునిగా పని చేస్తున్న కొల్లి నారపరెడ్డి, రామ సముద్రం సచివాల యంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న జినుకూటి పెద్ద యేసు ఉల్లంఘించారు. కొన కనమిట్ల సమీపంలో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్ళే వెళ్ళారు. మండలంలో ప్రస్తుతం అధికా రంలో ఉన్న పార్టీకి సంబంధించిన కార్యక్ర మాల్లో పాల్గొంటే ఏటువంటి చర్యలు ఉండగా అంటూ సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

చెరువులకు నీళ్ళు నింపాలని వినతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలోని చెరువులకు నీళ్ళు నింపాలని మెడపి గ్రామ ప్రజలు తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందించారు. ఈ వినతి పత్రాల అందజేత కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడపి గ్రామస్థులు మాట్లాడుతూ ఫిబ్రవరి మాసం నుండి భూమిలో నీటి శాతం తగ్గిపోయి భూ గర్భ జలాలు అడుగంటి పోయాయి. దీనితో ఇళ్లలో ఉన్న నీటి పంపులు,పొలాల్లో మోటారు పంపులు నీళ్ళు రాక రైతులు,ప్రజలు అల్లాడిపో తున్నారు.నీరు రాకపోవడంతో నీటి ట్యాంకర్ ద్వారా సుమారు 5 కిలోమీటర్ల దూరం నుండి నీటిని సరఫరా చేయాల్సిన పరిస్తితి నెలకొంది. 8 నుండి నాగార్జున సాగర్ కాల్వలు నీరు సరఫరా చేస్తున్నారని తెలిసింది.మా సమస్యను గుర్తించి సాగర్ జలాలను నీరు కుంటలకు, చెరువులకు నింపుకొనెల అనుమతి ఇప్పించాలని కోరారు.నీటి చెరువులు నింపడం వలన మళ్లి భూగర్భ జలాలు పెరిగి ఇళ్ళ,పొలాల బోరులలో నీటిశాతం పెరిగి ఎండాకాలంలో దాహర్తి తీర్చుకోవడానికి సహా యపడుతుందని కోరారు.ఈ కార్యక్రమంలో బాబురావు,వెంకట నారాయణ, ఆదినారా యణ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ నుంచి నీరు విడుదల

విశాలాంధ్ర - బాపట్ల : నాగార్జున సాగర్ నుంచి విడుదలైన జలాలు నేడు బాపట్ల జిల్లాలోకి ప్రవేశించనున్నాయని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జల వనరులు, ప్రాజెక్టులు అనుబంధ శాఖల అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పశ్చిమ కృష్ణ డెల్టా కింద కాల్వలకు ఒక వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల కాగా, 75 ట్యాంకులు, 3 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపాలన్నారు. నాగార్జున సాగర్ కాల్వల కింద 125 చెరువులను నింపడానికి 800 క్యూసెక్కుల నీరు విడుదలైందన్నారు. నీటి చౌర్యం అరికట్టడానికి మండల స్థాయిలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. తహసిల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లు, జల వనరుల శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ లు, డిఈ లు, ప్రజాఆరోగ్యశాఖ, మునిసిపల్ ఏఈ లను ఈ టీమ్‌లో సభ్యులుగా నియమించా మన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, జల వనరుల శాఖ ఎస్ఈ అబుతా లిమ్, ఈఈ మల్లి కార్జున్‌రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ విద్యా సాగర్, డిపిఓ రవికుమార్, ఆర్డీవోలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి: మేరుగు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాష్ట్రంలో తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకోవాలని వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున కోరారు. మండలంలోని పేర్నమిట్ట రామలింగారెడ్డి ఫంక్షన్ హాల్ నందు సోమవారం సంతనూతలపాడు నియోజకవర్గ పాస్టర్లతో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తిరిగి సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరుగు నాగార్జున గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు దుంపా చెంచీ రెడ్డి పాస్టర్లు పాల్గొన్నారు.

వేగేశనకు పల్లెలు బ్రహ్మరథం

- నాగరాజుపాలెం సర్పంచ్ దంపతులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - కర్లపాలెం : బాపట్ల నియోజకవర్గ టీడీపీ, బీజేపి, జనసేన ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రచారంలో భాగంగా నాగరాజు పాలెం, బోలాయపాలెం, తిమ్మారెడ్డి పాలెం, శ్రీరామ్ నగర్, బిడారిదిబ్బ, దిండువారి పాలెంలో ప్రచారం జోరుగా సాగింది, కూటమి పార్టీల నాయకులు, ప్రజలు కార్యకర్తలు, అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. నాగరాజుపాలెం నుండి ప్రారంభమైన ప్రచారంలో ముందుగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదుతో పాటు దర్గాలోనూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాగరాజు పాలెంలో ప్రధానమైన మంచినీటి సమస్య గురించి మాట్లాడుతూ తాగునీరే కాకుండా సాగు నీరుకి కూడా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామన్నారు. ఈ సందర్భంగా నాగరాజుపాలెం సర్పంచ్ దంపతులైన మస్తాన్ బి, కాశింలు వైసీపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, చంద్రన్న పాలనలోనే అభివృద్ధి సాధ్య పడుతుందని, అందుకే తాము పార్టీ మారినట్లు స్పష్టం చేశారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుతో చంద్రన్న సారథ్యంలో, పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ప్రగతి పథాన నడిపిస్తామని నరేంద్ర వర్మ అన్నారు.

యువ ఓటర్లపై అవగాహన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద ట్రిపుల్ ఐటీ కళాశాల నందు సోమవారం యువ ఓటర్లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎన్ పాడు రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ అధ్యక్షతన యువ ఓటర్‌లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. నూరు శాతం ఓటింగ్ పార్టిసిపేషన్ మరియు ఎథికల్ ఓటింగ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ భాస్కర్ పాటిల్ ఎంపీడీవో శ్రీహరి జిల్లా నోడల్ అధికారులు బి రవి, జ్యోతి ఉన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, పాటలు, నాటిక ప్రదర్శనల ద్వారా ఓటు హక్కు విలువ తెలియ చేస్తూ సందేశాత్మక కార్యక్రమాలు అందరినీ ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన మైనార్టీ నేత బుజ్జి

- బుజ్జి బ్రదర్స్‌కు సీఎం భరోసా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఆదివారం కనిగిరి నియోజకవర్గంలో జరిగిన సిఎం బస్సు యాత్ర కార్యక్రమంలో సీఎం బస చేసిన క్యాంప్ దగ్గర వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి, కొవిలంపాడు సర్పంచ్ బుజ్జి బ్రదర్స్,బోట్ల చిరంజీవి మర్యాపూర్వకంగా కలవడం జరిగింది. రాజకీయ భవిష్యత్ మీద సీఎం జగన్ మోహన్‌రెడ్డి కోరగా భరోసా ఇచ్చారు. మొదటి నుండి జగన్ మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం జగనన్న కోసం నేను నిత్యం కృషి చేస్తున్నందుకు సీఎం అభినందించారు. జిల్లా నేతలు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి ఎంఎల్ఏ అభ్యర్థి దద్దల నారాయణ యాదవ్, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొన్నారు.

శ్రీ క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు

- ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది అని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిది, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీక్రోధినామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరారు. ఈ క్రోధి నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో మరియు మంచి కొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ జిల్లా ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం తెలిపారు. షడ్రుచుల సమాహారంతో ప్రారంభమయ్యే ఉగాది కనిగిరి ప్రజలకు నూతన సంవత్సర శోభనం తెస్తూ కొత్త లక్ష్యాలకు ఆలోచనలకు ఉజ్వల భవిష్యత్తుకు సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సమృద్ధిగా వానలు కురవాలని పంటలు బాగా పండాలని రైతులకు మేలు జరగాలని అన్నారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలు ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.

తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

విశాలాంధ్ర-దర్శి : ఎన్నికల విధుల్లో భాగంగా రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా సందర్భంలో సోమవారం కురిచేడు మండలము, వెంగాయపాలెం చెక్ పోస్ట్ వద్ద ఇరువురు వద్ద సంబంధించి రూ.2,13,000 లు పట్టుకొని, సదరు డబ్బులను సీజ్ చేసి, జిల్లా ట్రెజరీ నందు డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు.

వ్యాపారస్తులకు అండగా ఉంటా ఆదరించండి

- చీరాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : వ్యాపారస్తులకు అండగా ఉంటానని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని చీరాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు.చీరాల మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మందిరం వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని మార్కెట్లోని ప్రతి కొట్టుకు వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని, రాష్ట్రాభివృద్ధి జగన్‌కే సాధ్యమన్నారు. వ్యాపారస్తులకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని,పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా నన్నారు.వ్యాపారస్తులందరు అండగా నిలచి ఎమ్మెల్యే గా తనకి ఓటు వేసి గెలిపించాలని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ కి కూడా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, మామిడాల రాములు,చీమకుర్తి బాల కృష్ణ, గుంటూరు ప్రభాకర రావు,చిన్ని లీలాధర్,రవి షాపింగ్ మాల్ అధినేత తిరువీధుల రవి, శ్రీరామ్ వేణుగోపాల్,వలివేటి రాము, వేముల చంద్రశేఖర్,శ్రీరామ్ బుజ్జి, తాతా కుమారస్వామి,మేడూరి సాయి, సంకా రవి, వేమా బ్రహ్మా నందం,భారత్ పూర్ణ, అర్వపల్లి లీల,అచ్చుతా శ్రీనివాసరావు,చారగుల్ల గురు ప్రసాద్,చీరాల వేటపాలెం మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్లు,అర్బికే చైర్మన్లు,చైర్మన్,వైస్ చైర్మన్లు,మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు,కో ఆప్షన్ సభ్యులు, వైస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

శివాజీ నగర్‌ను పర్యటించిన గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : శివాజీ నగర్ దర్శి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్నికల పర్యటనలు అడుగడుగున హారతులతో స్వాగతం పలుకుతున్నారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని15,19వ వార్డుల్లో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టీడీపీ అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు బలపరిచారని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారంలో అత్యధికంగా మహిళలు పాల్గొని ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్ల వివరించారు. పెన్షన్లు పంపిణీలో పథకం ప్రకారం జాప్యం చేసి తెలుగుదేశం పార్టీపై ఆ నెట్ మోపుతుందని అనుమయులకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టి నిధులు లేకుండా చేసి పెన్షన్ పబ్లిక్ టీడీపీ అడ్డుపడుతుందని దుష్ప్రచారం ప్రజలు నమోదు అని చెప్పారు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ 4000 రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి ముఖ్యమంత్రిగా చంద్రబాబు కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. సాయంత్రం ఎవరు పంచాయతి ప్రజలని శివరాజ్ నగర్ లో ఎన్నికల ప్రచార నిర్వహించారు నా అదృష్టం అని దర్శి ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు గొట్టిపాటి నరసయ్య గొట్టిపాటి బుజ్జిల వారసురాలుగా నేను రాజకీయంలో నన్ను ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారశెట్టి పాపారావు నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య కౌన్సిలర్లు దారం సుబ్బారావు కనకం శ్రీను శోభారాణి గురు సుబ్బారెడ్డి మారెళ్ళ వెంకటేశ్వర్లు పరగాలయ్య దారం నరసింహారావు, తిరుమల వెంకీ, తిరుమల సుబ్బారావు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన సూర్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ వైసీపీ నేత మరియు హనుమంతునిపాడు మండల పరిధిలోని ఉన్న సీతారాంపురం గ్రామానికి చెందిన వైసీపీ ఆస్ట్రేలియా కోఆర్డినేటర్ చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి సోమవారం ప్రకాశం జిల్లా బస్సు యాత్రలో ఉన్న సీఎం జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి నియోజకవర్గంలో ఆయన చేస్తున్న ప్రచారం తదితర అంశాలను సీఎంకు వివరించారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,కనిగిరి ఎమ్మెల్యే దద్దాల నారాయణ యాదవ్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర - వేటపాలెం : ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కానీ అడ్డు ఆపు లేకుండా ఇసుక అక్రమ రవాణా భారీగా ప్రతిరోజు వందల సంఖ్యలలో ట్రాక్టర్లను తరలిస్తున్నారు.వేటపాలెం 216 జాతీయ రహదారిపై పందిళ్ళపల్లి నుండి చీరాల వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను ఆదివారం అర్ధరాత్రి చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇసుక అక్రమార్కులను హెచ్చరించారు. ఇసుక రవాణా చేస్తే తమకు సమాచారం అందించాలని రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, వేటపాలెం ఎస్సై జి సురేష్ లు తెలిపారు. ప్రతిరోజు యదేచ్చగా ఇసుక రవాణా జరుగుతున్న గాని ఆదివారం అర్ధరాత్రి మాత్రమే దాడులు జరిపి అదుపు లోనికి తీసుకోవటం హర్షణీయమేనని ,ప్రతిరోజు గస్తీ నిర్వహిస్తే ఇసుకాసురులను అదుపు చేయవచ్చని, అరా కోరా దాడులతో ఫలితం ఉండదని, స్థానిక ప్రజలు అంటున్నారు.

తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రాబోయే వేసవి లో ప్రజల దాహార్తి తీర్చేందుకు తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం , తహసిల్దార్ నాగరాజు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ కాలువ నుంచి తాగునీటిని కోసం నీటిని విడుదల చేయడం జరిగిందని, రాబోయే నాలుగు రోజుల్లో సాగర్ జలాలు వస్తున్నందున, చెరువులకు నీరువచ్చే కాలువలను, రిపేర్లు చేయించుకోవాలని అన్నారు. పోలీసుల సహకారంతో పంచాయతీరాజ్ అధికారులు, చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం పదకొండు గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇళ్లల్లోనే ఉండాలని తెలిపారు . ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 గంటలకే పనిలోకి వెళ్లి 10 గంటల లోపు ఇళ్లకు చేరుకోవాలని, మరల సాయంత్రం నాలుగు తరువాత పనులు చేసుకోవాలని అన్నారు. కూలీలకు మంచినీళ్లు, మజ్జిగ కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులు వీఆర్వోలు పాల్గొన్నారు.